# మోడు చిగురించింది

– డా॥ ముక్తేవి భారతి



మీ అమ్మమ్మకి అనలు బుద్దుందా... నిన్నెందుకు పంపించింది. డాక్టరు శంకరం, లలితపై చిరాకు పడ్డాడు, బెడ్‌రూము కిటికీ తలుపులు తీస్తూ. 'అమ్మమ్మకి కాళ్ళనొప్పులట, మేడ మీదకి రాలేనంది. ఏదో నసిగింది లలిత, 'సరే, ఆ కాఫీ అక్కడ పెట్టి వెళ్ళు – ఇంకెప్పుడూ నా గదిలోకి రాకు' అన్నాడు డాక్టర్ శంకరం లలితని ఎగాదిగా చూస్తూ... లలిత గబగబా మెట్లు దిగింది. కళ్ళలో నీళ్ళు, 'ఇంకోసారి చచ్చినా వెళ్ళను' వంటింట్లో వున్న సీతమ్మ వినేలా అంది లలిత.

'ఆ– ఏదో, ఒక్కొక్కసారి కోపంగా వుంటాడులే అదీ పొద్దున్నే కదా అంది చాలా తేలిగ్గా ఆ విషయాన్ని తీసుకుని.

లలిత అమ్మమ్మ దగ్గరకి వచ్చిందీమధ్యే.... పైగా యూనివర్సిటీలో చదువుకుంటోందని ప్రత్యేకంగా చూసేది లలితని అమ్మమ్మ

ఆ రోజు లలిత చదువుకునే గదిలో ట్యూబ్‌లైట్ సరిగ్గా వెలగటం లేదు. స్టార్టర్ కొంచెం కదిలించాలి... అంతే...! అయినా, నా కంత తొందరేం లేదు – ఈ రాత్రి చదువుకోను. లైటార్పి హాయిగా పడుకుంటా, నువ్వు ఈ బల్లెక్కి ఆలైటు గొడవ పడకు' అంది లలిత.

'అలాగేలే' అంది అమ్మమ్మ.

లలిత లైటార్పి, ముందు గదిలో కూచుంది. ఓ పది నిముషాలకి అమ్మమ్మ గొంతు 'ఈ బల్లెక్కు..... అందుతుంది' అంది.

లలిత ఆ గదిలో కొచ్చేసరికి శంకరం ట్యూబ్ లైట్ సరిచేశాడు. ఆ లైటు వెన్నెల వెలుగులో లలిత శంకరాన్ని చూసింది. 'అబ్బ, ఎంత అందంగా వున్నాడో, మనసు గుసగుసలు చెప్పింది. శంకరం లలిత వంక చూస్తూ మీ అమ్మమ్మ నన్ను ఊరికే కూచోనియ్యదులే' అన్నాడు.

కాఫీ బల్లమీద పెట్టి అమ్మమ్మ లోపలకెళ్ళి పోయింది. 'ఇప్పుడూ మా అమ్మమ్మకి బుద్ధి లేదుకదూ' అంది లలిత. శంకరం పకపకా నవ్వి, 'నాకు లేదు' అంటూ ఒక్కసారి లలిత వంక చూసి గబగబా వెళ్ళిపోయాడు.

లలిత పొడవైన జడముందుకేసుకుంది.... అమ్మమ్మ అయినా ఈ డాక్టరుగారికి చెప్పదెందుకో, లక్షణంగా పెళ్ళి చేసుకో అని, భార్యపోతే, ఇంత చిన్న వయసులో ఇలావుండిపోతావా అని–ఇలా అనుకుంటూ లలిత అమ్మమ్మ దగ్గరకొచ్చింది. ఎందుకో ఆమాట బైటకి అనటానికి మనస్కరించలేదు–ఎవరు చేసు కుంటారు?!! ఎవర్నో పెళ్ళి చేసుకోమని అమ్మమ్మ శంకరానికి చెప్తుందా!!.

★★★

చూస్తూ చూస్తూ ఉండగానే ఏడాది గడిచి పోయింది. డాక్టరు శంకరం చాలా ఉత్సాహంగా ప్రాక్టీస్ చేస్తూ, ఒక్కక్షణం తీరికలేకుండా వుంటున్నాడు..... ఇప్పుడు చేసుకుంటాడులే పెళ్ళి అనుకుంటూ లలిత మేడమీద అటు ఇటు తిరుగుతూ అనుకుంది. వీధిలో కారాగటం, డాక్టర్ శంకరం మరో ఆమె కారులోంచి దిగి లోపలకెళ్ళి పోవటం జరిగింది.

**"శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం"**

1-9-1901 రాంకోఠి (హైదరాబాదు) లోని రావి చెట్టు రంగారావు జగీర్దార్ బంగళాలో నెలకొల్పబడి, సుల్తాన్ బజార్‌లో ఉన్న భవనంలోకి 30-9-1921న మార్చబడింది. తెలుగు భాషాభివృద్ధికి, సాంస్కృతిక వికాసానికి ఈ గ్రంథాలయం ఎంతో తోడ్పడింది. ఆంధ్రదేశంలోని ప్రముఖ కవులు, సాహితీవేత్తలు అందరూ ఏదో ఒక సందర్భంలో ఈ గ్రంథాలయంలో కవితా గానం చేశారు; సాహిత్య గోష్ఠులలో పాల్గొన్నారు. నిజాం సంస్థానంలో స్థాపించబడిన మొదటి గ్రంథాలయం ఇదేనని అంటారు.

లలిత గబగబా మెట్లుదిగి లోపలికి పరిగెత్తింది. 'అమ్మమ్మా... డాక్టరు గారితో వచ్చినావిడెవరూ' అంది.... 'ఆ ఎవరో డాక్టరయ్యాక అతనితో కలసి పనిచేసేవాళ్ళు, వీళ్ళు, ఉంటారు మరీ' అని ఓ దీర్ఘం తీసింది అమ్మమ్మ.

రోజులు గడుస్తున్నాయి... డాక్టర్ శంకరం లలిత చదువుకుంటున్న గదిలోకొచ్చాడు.... ఉలిక్కిపడింది లలిత.

'అమ్మమ్మలేరా'- అన్నాడు కుర్చీ జరుపి కూర్చుంటూ 'ఒంట్లోబాగాలేదా'

'డాక్టర్ని ఇంట్లో పెట్టుకుని, ఒంట్లో బాగుండలేదంటే ఎలా' అంటూ శంకరం ముందు గదివైపునడుస్తూ, వెనక్కి తిరిగి లలితవంక చూశాడు. చక్కగా వుంది, "కాకపోతే వయసు... అయినా లక్షణంగా చిన్న వాడిని చేసుకుంటుంది, కానీ చూద్దాం" ఇలా ఏదో మనసులో అనుకుంటూ అమ్మమ్మ దగ్గరకెళ్ళాడు.

వంటింట్లో హాయిగా పనిచేసుకుంటోంది అమ్మమ్మ.

'ఒంట్లో బాగాలేదని' ...

'ఎవరికీ నాకా అమ్మమ్మ నవ్వి, 'లలితలేదూ' అంది డాక్టరు శంకరం మాట్లాడకుండా వెళ్ళిపోయాడు. అతని మనసు రకరకాలుగా ఆలోచనలు చేస్తుంది. అమ్మమ్మ ఎప్పుడూ లలిత గురించే తనతో ఏదో వంకని మాట్లాడుతుంది. ఎందుకో !! శంకరం పెదాలపై నవ్వు కదిలింది. "అందుకే" అనుకున్నాడు సరదాగా.

దేవదాసు సినిమా చూద్దామా అంటూ పేపరు తీసుకుని లోపల కొచ్చాడు శంకరం. 'నేను రాలేనుకానీ' 'అమ్మమ్మ అంటుంటే, కొత్త సినిమా ఇది... ఆ సినిమాలో హీరోయిన్లు కట్టుకున్న డ్రెస్‌లు చూడ్డానికే వెడుతున్నారందరూ' అన్నాడు లలితవైపు చూస్తూ. "మరింకేం, మీరిద్దరూ వెళ్ళండి" అంది అమ్మమ్మ

మీ అమ్మమ్మకి బుద్ధిలేదు అంటాడు శంకరం అనుకున్న లలితకి తన చెవులను తనే నమ్మలేకపోయింది. 'పద వెడదాం' అన్నాడు. ఖంగారు పడ్డ లలిత, 'మీతోనా' అనేసి, వెంటనే సద్దుకుని, 'అమ్మమ్మ వస్తే' అంది. 'అమ్మమ్మ రాదు, నువ్వురావా' అన్నాడు డాక్టర్ శంకరం ఒత్తైన జుట్టు సరిచేసుకుంటూ లలిత మాట్లాడలేదు. శంకరం కొద్ది క్షణాలు అక్కడ నిలబడి గబగబా వెళ్ళిపోయాడు... కారు ముందు సీట్లో శంకర్ పక్కన, అతని అసిస్టెంట్ రజనితో కారు కదిలిపోయింది. క్షణంలో.....

★ ★ ★

యూనివర్సిటీసుంచి వస్తూంటే లలితకి, సుందరి బస్సులో కలిసింది. బస్‌లో చాలా రష్..... కదిలేందుకు చోటులేదు.

బస్సాగగానే హమ్మయ్య అనుకుంటూ దిగారు లలిత, సుందరి. 'మా యింటికిరా' అంది లలిత, ఇద్దరూ కలసినడుస్తున్నారు. లలితఇంటి ముందు ఆగగానే, గోడకున్న బోర్డు చూసి, ఆశ్చర్యంగా 'ఇక్కడుంటారా డాక్టరుగారూ', అంది ఎంతో సంతోషంగా సుందరి.

'తెలుసా' అంది లలిత.

'బాగా - మొన్ననేగా డాక్టరుగారు, మా అక్క నేను కలిసి దేవదాస్ సినిమాకెళ్ళాం' అంది సుందరి. లలిత ఏమీ మాట్లాడలేదు.

'అందులో, ఆ హీరోయిన్ డ్రస్ డాక్టర్ గారికి చాలా నచ్చింది... ఎంత బాగుందో... అలాటిది కనిపిస్తే చెప్పు కొంటానన్నారు'. అంది సుందరి లలిత క్రింది పెదవి రక్కువ కరుచుకుంది.

సుందరి కూచున్నంత సేపూ శంకరం గురించేఎక్కువగా మాట్లాడింది... డాక్టరయుండిఎన్ని అభిరుచులో అంటూ శంకరం కర్ణాటక సంగీతం పాడతాడంది... ఇలా ఎన్నెన్నో చెప్తుంటే, 'అబ్బా ఇన్ని విషయాలుతెలుసానీకు - నా ఇంట్లోవున్నా నా కొక్క విషయం తెలియదే' అంది లలిత.

'తెలుసుకోవాలనుంటే తెలుస్తాయి తల్లీ' అంది అటుఇటు చూస్తూ, డాక్టరు కారు గుమ్మంలో ఆగిందా అన్నట్టు- దీన్నెందుకు చేసుకుంటాడూ, ఇంత అనాకారిని అని మనసులో అనుకుంది లలిత.

ఇంక రెండు నెలలే యూనివర్సిటీ-తర్వాత పరిక్షలు. ఆరోజు అమ్మమ్మ లలిత పక్కన కూచుని, "ఓమాటవిను" అంది నెమ్మదిగా... "అతన్ని అడగనా" అంది. ఎవర్ని ఎందుకు అనకుండానే లలిత "అయినా అమ్మమ్మా, అతని వయసు... పెళ్ళయిన... నసిగింది లలిత.

అమ్మమ్మ పక్కున నవ్వింది. "వయస్సా-అది అంత ముఖ్యమా నాకూ తాతయ్యకు ఎంత తేడానో తెలుసా" అంది

'అదివేరు-కానీ, ఊ.... ఆలోచిస్తాలే' అంది నసిగి లలిత.

'ఇలా ఆలోచిస్తూ వుండు- మంచి పనులు తొందరగా చెయ్యాలి.' అంది అమ్మమ్మ కోపంగా.

అంతలో గది తలుపు చప్పుడైంది. ఎదురుగా శంకరం "ఈ అమ్మమ్మకి ఆలోచనరాదా... అంతెత్తు మనుమరాలికి పెళ్ళి చేయాలని, పైగా, అమ్మమ్మకి నేనంటే ఎంతో ఇష్టం. అభిమానంకదా'' ఇలా మనసులో అనుకుంటూ, కుర్చీజరుపుకు కూర్చు న్నాడు శంకరం మనసు రోజూ లలితవైపే మొగ్గుతోంది. కానీ, లలిత మనసు తనకు తెలియదెట్లా!!-

రెండోపెళ్ళివాడినని ఇష్టంలేదేమో - శంకరం మనసులో ఏదో బరువుగా భావంకదిలింది. మరుక్షణంలో చిరునవ్వు ముఖంలో తొంగి చూసింది. అలనాటి కందు కూరి వితంతువుల్నే వివా హమాడమన్నాడు-నాలాటి వాడిని మళ్ళీ పెళ్ళాడొద్దన్నాడా"- ఈ లలితకి అదేమనసులో ఉంటే, ఇలాటి లలితలు వందలమంది నన్ను పెళ్ళాడటానికి సిద్ధంగా వున్నారు... శంకరం మనసు చాలా చిరాగ్గా వుంది. అంతలో అమ్మమ్మ కాఫీ తెచ్చి బల్లమీదుంచింది.

'ఏమిటో శంకరం-నాకు పెద్ద బెంగగావుంది' అంది కుర్చీలాక్కుని పక్కన కూచుంటూ. అంతలోనే లలితవచ్చి సోఫాలో కూచుంది. ఈ శంకరంతో చనువుగా వుండదెందుకుతనూ, అతను ఎంతో స్నేహంగా మాట్లాడినా తనెందుకు మాట్లాడదూ!..... లలిత శంకరం కళ్ళలోకి చూసింది. శంకరం లలిత కళ్ళలోకి చూసాడు.

'మీ పరిక్షలయిపోయాయా'- అన్నాడు లలితతో. అంతలో 'అందుకే మరినాకు బెంగ' అన్నాను- "పరిక్షలయిపోయాయి-అది వాళ్ళ ఊరువెళ్ళి పోతుంది-మళ్ళీ, నువ్వూ, నేను"- అంది అమ్మమ్మ.

'పరిక్షలయిపోతే ఊరెళ్ళిపోవాలా... పెళ్ళి చేసుకుని హాయిగా ఇక్కడే ఉండిపొమ్మనండి' అన్నాడు శంకరం అమ్మమ్మతో లలితవంక చూస్తూ.

'ఈ రోజైనా వస్తావా... అలా డిన్నర్‌కి వెడదాం' అన్నాడు. 'వెళ్ళు' అంది అమ్మమ్మ. లలిత నవ్వి ఊరుకుంది.

శంకరంకి చాలా చిరాకనిపించింది. ఈ అమ్మాయిని తను బతిమాలుతున్నాడా... చాలా పొగరనుకుంటా- ఇంకో ఆడపిల్లయితే, వెంటనే ఒప్పుకుని రాదా... అయినా,..

'శంకరం ఒక్క నిమిషం లలితవంక చూసి వెళ్ళిపోయాడు. 'ఏ ఆడ పిల్లయినా మంచి అవకాశం జారవిడుచు కుంటుందా- అయినా నేను రెండో పెళ్ళి వాడికిందే వస్తానా!! - నాలుగు నెలలు కాకుండా యాక్సి డెంటులో భార్య మరణిస్తే...!! స్టుపిడ్ లలిత!!- శంకరంకారు స్టార్టుచేసుకు బయటకెళ్ళి పోయాడు.

లలిత ఎటూ తేల్చు

## రెండవ ప్రపంచ యుద్ధం

1-9-1939న జర్మన్ సైన్యాలు పోలండ్‌పై దాడి చేయడంతో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. 61 దేశాలు (అన్ని ఖండాలు) ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ యుద్ధంలో పాల్గొన్నాయి. ఐదున్నరకోట్ల మంది చనిపోయారు. 32 లక్షల కోట్ల రూపాయల సంపద నాశనమైంది. జర్మనీ, జపాన్ సైన్యాలు ఓడిపోవడంతో 1945 జూన్‌లో యుద్ధం ముగిసింది.

కోలేదు.. అతన్ని ప్రేమిస్తోందా!! లేకపోతే ఆరోజు డాక్టరు గారు వాళ్ళక్క తను దేవదాసు సినిమాకెళ్ళామని సుందరి చెప్పినప్పుడు తనుముఖం ఎందుకు ముడుచుకుందీ!! ఆసినిమాలో హీరోయిన్ డ్రెస్‌లాటిది కొనిస్తానని శంకరం అన్నాడని సుందరి చెప్పినప్పుడు కిందపెదవి ఎందుకు కొరుక్కుందీ!! - లలిత దీర్ఘంగా నిట్టూర్చి, అలానే, ఆకారు వెళ్ళిన వైపే చూస్తూకూచుంది.

## దాదాభాయి నౌరోజి

"గ్రాండ్ ఓల్డ్ మ్యాన్ ఆఫ్ ఇండియా" గా గుర్తింపు పొందిన దాదాభాయి నౌరోజీ సెప్టెంబర్ 4,1825న జన్మించారు. 1855లో వ్యాపారం నిమిత్తం ఇంగ్లండ్ వెళ్ళిన నౌరోజి అక్కడ 'ఇండియన్ సొసైటీ'ని స్థాపించి భారతదేశ పరిస్థితులను అక్కడి వారికి తెలియ జెప్పారు. 1892లో ఇంగ్లండు పార్లమెంటుకు పోటీ చేసి లిబరల్‌పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. బ్రిటిష్ పార్లమెంటుకు ఎన్నికైన మొదటి భారతీయుడుగా కీర్తి పొందారు.

★ ★ ★

లలిత ఊరెళ్ళిపోయింది...

నెలరోజులు తిరిగేసరికి పోస్టులో ఉత్తరం కళ్ళను నమ్మలేక పోతోంది... ఊపిరిబిగపట్టి అక్షరం అక్షరం చదివింది లలిత. "మా వాళ్ళంతా అతను రెండో పెళ్ళివాడని నాకన్నా పదేళ్ళు పెద్దవాడని చాలా వ్యతిరేకించారు నా నిర్ణయానికి ఈ రోజుల్లో రెండు మూడేళ్ళు తేడా చాలని. నేను చాలా తొందరపడుతున్నానని మా అక్కయ్య, అన్నయ్య నాతో పోట్టాడారు. కానీ లలితా నిజమైన ప్రేమకి ఇవన్నీ అడ్డంకులా అనిపించింది నాకు. పైగా శంకరం లాటి గొప్పవ్యక్తి నా జీవిత భాగస్వామి కావటం నా పూర్వజన్మపుణ్యం అనుకుంటున్నా... ముఖ్యవిషయం, నేను, శంకరం రిజిస్టరు మ్యారేజి చేసుకుందుకు నిర్ణయించాం. పెనెలలోనే పెళ్ళి!! నువ్వు తప్పక రావాలి!!

లలిత చేతిలో ఆ ఉత్తరం అలా కదులుతోంది - శంకరం సుందరిని పెళ్ళిచేసు కుంటున్నాడా!! - ఎందుకు చేసుకోడూ!! నీ చుట్టూ ఎన్ని సార్లు తిరుగుతాడు!! లలిత అంతరాత్మ ఎదురు ప్రశ్న వేసింది.

అంతలో ఫోనుమో గింది..'విను - శంకరం పెళ్ళి-ఎవరితో అనుకుంటు న్నావ్ - ఆ నల్లపిల్ల ముఖాన స్ఫోటకంమచ్చలు, పిలకజడ.... అదే, ఆ సుందరి - సుందరి' అమ్మమ్మగొంతు అవతలవైపు నించి "వింటున్నావా-ఇంకా ఆలోచిస్తూ అలాగే ఉండు - మనసు, గుణము ముఖ్యమనుకున్నాడు, రూపంకాదు - అందుకే, మంచి నిర్ణయం తీసుకున్నాడు - లలితా, పై నెలలో రిజిస్టరు మారేజటరా" అమ్మమ్మ ఫోను పెట్టేసింది. లలిత కళ్ళలో నీటిపొర.

★ ★ ★

లలితవాలుకుర్చీలో కూచుంది. పిన్ని, అమెరికాలో ఉంటోంది. ఒక్కసారి గుర్తొచ్చింది. పిన్నికి పెళ్ళవటం, భర్తపెళ్ళయిన నాలుగేళ్ళకే క్యాన్సరుతో మరణించటం లలితకి తెలుసు. ఆతర్వాత అమ్మమ్మ ఎన్నెన్నో ప్రయత్నాలు చేసి, ఓ బీద పిల్లాడిని తెచ్చి, అతనికి చదువుచెప్పించింది. అతను ఇంజనీరయ్యాడు. పిన్నిని పెళ్ళిచేసుకున్నాడు. -అదీ అమ్మమ్మ అంటే!! అమ్మమ్మ అంత ఆధునికంగా ఆలోచించగలిగింది. ఓ జీవితానికి వెలుగు చూపింది!!

మరి తనెందుకు శంకరంని పెళ్ళాడటానికి వెనుకాడింది!! - సమాధానం ఏమీ రాలేదు లలిత మనసులోంచి!!

కాలంగడిచిపోయింది లలిత జుట్టులో వెండితీగలు మెరుస్తున్నాయి. గొప్ప ఉద్యోగంలో స్థిరపడింది. అన్నీ ఉన్నాయి, కానీ ఏదో లేదు- ఏదో అశాంతి!!

శంకరం, సుందరి సినిమానుంచివచ్చారు. అమ్మమ్మ ఎవరితోనో మాట్లాడుతోంది... అవతలి గొంతు వినిపించటంలేదు. కానీ శంకరం గ్రహించాడు లలిత వచ్చిందని.

ఎందుకో లలితకి, ఒక్కసారి తను సుందరి, ఆనాడు మాట్లాడుకున్న కబుర్లు గుర్తొచ్చాయి. ఒకసారి పెళ్ళయిన వాడిని నేను ఎట్టిపరిస్థితుల్లోనూ చేసుకోను అంది లలిత. 'నాకదేంలేదు-నన్ను ఇష్టపడేవాడు భార్యపోయి పిల్లలున్న వాడయినా సరే, విడాకులు తీసుకున్నవాడయినాసరే చేసుకుంటా - జీవితంలో ఎక్కడో అనుకోకుండా విధి ఒక్కక్షణం వక్రిస్తే, ఇక సమాజంలో వాళ్ళకి చోటులేదా!! -

శంకరం విషయమే తీసుకో... భార్య యాక్సిడెంటులో మరణిస్తే అతను బాధ్యుడా- అతను రెండో పెళ్ళివాడె - లలితా! లలితా ఈ రకంగా ఆలోచించకు, అతనికి నువ్వంటే ఇష్టమని నీకు తెలుస్తోంటే, నువ్వెందుకు వెనకాడుతున్నావ్ - నీకిష్టం లేకపోతే సరేననుకో"- ఇలా సాగిన ఆనాటి మాటలు లలిత చెవుల్లో గింగురుమన్నాయి...

ఇప్పుడర్థమయింది శంకరం సుందరిని అంత తొందరగా ఎందుకు పెళ్ళి చేసుకున్నాడో!! - లలిత అటూ ఇటుచూసింది.

ఆ రాత్రే లలిత ఊరెళ్ళిపోయింది. వెడుతున్నప్పుడు అమ్మమ్మ ఓ పుస్తకం లలితకందించి, శంకరు నీకిమ్మన్నాడు అంది.

లలితబ్యాగ్‌లో పెట్టుకుంది మాట్లాడకుండా- అట్టవేసుందిదానికి ఇంట్లోకెళ్ళగానే పుస్తకం తెరిచింది!!-

అది తెల్లకాగితాల చిన్నపుస్తకం!! అందంగా వున్న అక్షరాలు!! వితంతువైన మీ పిన్నిని పెళ్ళిచేసుకున్న మీ బాబాయి ఎంతో ఉన్నతుడు కదా!! భార్యపోయి, ఇద్దరు పిల్లల తండ్రిఅయిన మీ తాతయ్యని పెళ్ళాడిన మీ అమ్మమ్మ ఎంత గొప్ప వ్యక్తిత్వమున్నదో మీకు తెలియదా!! విడాకులు పొందిన డా॥ నీరజ కులాంతర వివాహం చేసుకుని హాయిగావుంది తెలుసు గా!!-

అమ్మమ్మల తరంకన్నా వెనక్కి వెనక్కి వెళ్ళి ఆలోచనలు, భావాలు ఇంక తగవని, పెళ్ళికి ముఖ్యమైంది ఇద్దరు వ్యక్తుల సదవగాహన మాత్రమే నని మీకు హితవు చెప్తున్నా - డాక్టరు శంకరంగా కాదు, సుందరిభర్తగా !!

ఇప్పుడయినా ఆలస్యం కాలేదు, పెళ్ళి చేసుకోవాలనుకుంటే!! పెళ్ళే అక్కర్లేదనుకుంటే - మీ ఇష్టం- శంకరం!! లలితకి కన్నీళ్ళాగలేదు!! -

అప్రయత్నంగా లలిత అద్దంముదర వెళ్ళినిలబడింది!! వెండి తీగలు జుట్టులో మెరిసాయి మరొక్కసారి.

ఈ ఉత్తరం సుందరిని పెళ్ళిచేసుకోక ముందు నాకు రాసివుంటే ఎంత బాగుండేది తన జీవితం!!

-లలిత ఆ ఉత్తరాన్ని జాగ్రత్తగా తన పెట్టెలో అట్టడుగున దాచుకుంది!!...

సుందరి, శంకరం, హైదరాబాదులో చుట్టాలింటికొచ్చారు. సాయంత్రం టాంక్‌బండ్ దగ్గరకి పిల్లలతో బయలుదేరాడు శంకరం.

ఆ నీళ్ళ, ఆబుద్ధుడు, అస్తమిస్తున్న ఆ సూర్యుడు, ఆ సాయంత్రం శంకరం మనసుకి ఎంతో ఆనందాన్నిచ్చాయి.

అలా చూస్తూ, "అరె అటుచూడు అటు" అన్నాడు సుందరి భుజంపై చేయేసి శంకరం!!

సుందరి చూపుమరల్చు కోలేకపోయింది...

గబగబా ఇటునించి అటురోడ్డుదాటారు శంకరం, సుందరి పాప్‌కారన్ తింటూ నడుస్తున్న ఆముగ్గుర్నీ చూస్తూ ఒక్కక్షణం అవాక్కయిపోయాడు శంకరం.

లలిత గబగబా ముందుకొచ్చింది... శంకరాన్ని చూస్తున్న ఆనందంతో కళ్ళు మెరిసాయి. 'రాజారావ్, నా భర్త, ఇది స్మిత నాకూతురు, ఇంటర్ చదువుతోంది' అంది లలిత.

శంకరానికి అర్థమయి పోయింది... ఇంటర్ చదివే పిల్లవున్న రాజారావ్ భార్య లలితా!! - అంటే!!

లలిత ఎంతో అందంగావుంది. జుట్టుకి రంగేసుకుంది. లిప్‌స్టిక్ పెదాలు మెరుస్తున్నాయి గుప్పెడు పాప్‌కారన్‌శంకరం చేతిలో పోసి,"ఈవిడ నా భార్యమాత్రమే కాదు, నా ఫ్రెండ్, నా ఫిలాసఫర్ నాగైడ్" అంటూ రాజారావు లలిత భుజంపై చేయివేసాడు ఆప్యాయంగా.

శంకరం కళ్ళలో ఆనందపు అల కదిలింది ఆక్షణం సుందరి లలితవంకే చూస్తూ " ఈ ముక్కు పుడకేమిటీ, నీకిష్టం లేదనే దానివిగా" అంది.

"మావారికిష్టం, అందుకని" - లలిత ముక్కుపుడక తళుక్కున మెరిసింది. ★

## రావి నారాయణ రెడ్డి

తెలంగాణాలో కమ్యూనిస్టు పార్టీ స్థాపనలో, నిర్మాణంలో గణనీయమైన కృషి చేసిన రావి నారాయణరెడ్డి సెప్టెంబర్ 7, 1991న మరణించారు 1933లో హైదరాబాదులో నెలకొల్పబడిన హరిజన సేవాసంఘానికి కార్యదర్శిగా ఉన్నారు. అస్పృశ్యతాని వారణ, హరిజన పాఠశాలలు వసతి గృహాలు నెలకొల్పటం లాంటి కార్య క్రమాలు నిర్వహించారు. పార్టీ ఆధ్వర్యంలో రైతు సంఘాలను, కార్మిక విద్యార్థి సంఘాలను స్థాపించారు.